www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 30 | 22-04-2024 | పుటలు : 4




## పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం


ఆదికవి నన్నయ యూనివర్సిటీ ద్వారా శ్రీరాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పీజీ డిప్లొమా ఇన్ యోగా వన్ ఇయర్ పార్ట్ టైమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరంలో 50 సీట్లు చొప్పున కోర్సును అందిస్తున్నామన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన స్త్రీ, పురుషులు పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు మే 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు రూ.6 వేలు, బయట వారికి రూ.10 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, యోగా సంస్థ ప్రతినిధులు జివిఎస్. రామరాజు, ఎం.బి.జి.ఎస్. శర్మ, ఎన్. శివశంకరరావు మరియు విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## ఉపకులపతి ఉవాచ



తెలుగు కవిత్వానికి తీరుతెన్నులు ప్రవచించినది ఆదికవి నన్నయ భట్టారకులు. నిత్య సత్యవచనుడైన నన్నయగారి పేరుతో విశ్వవిద్యాలయానికి నామకరణం జరిగింది. గోదావరి జిల్లాలప్రజల ఆకాంక్ష మేరకు, గోదావరి విశ్వవిద్యాలయ సాధనసమితి ఉద్యమ ఫలితంగా **2006** ఏప్రిల్ **22**న నన్నయ పేరుమీదుగా విశ్వవిద్యాలయం ఏర్పాటయింది. నాటినుండి సౌకర్యాలను, కోర్సులను, విశేషమైన గుర్తింపు లను, భవన నిర్మాణాలను ఏర్పాటు చేసుకుంటూ విద్యా సేవలను అందిస్తూ విశేషమైన గుర్తింపులను సొంతం చేసుకుంటూ క్షణక్షణాభివృద్ధిని పొందుతోంది. బోధనబోధనేతర సిబ్బంది కృషి, విద్యార్థుల సహకారం విశేషమైనది. ప్రతి ఏటా ఏప్రిల్ **22** న మనం విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అందిస్తున్నాను.


ఆచార్య కె.పద్మరాజు




(ఏప్రిల్ 22)

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు!!

- నన్నయవాణి




## ధరిత్రీ దినోత్సవం
## ఏప్రిల్ 22

ప్రకృతిః పంచభూతాని గ్రహా లోకాః స్వరాస్తథా!
దిశః కాలశ్చ సర్వేషాం సదా కుర్వంతు మంగలం!!

ప్రకృతిలోని పంచభూతాలు, అంతరిక్షం, గ్రహాలు ఈ విశ్వమంతటికి శుభం జరగాలని మన పూర్వీకులు నిత్య ప్రార్థనలు చేసేవారు. "సర్వేజనాః సుఖినోభవంతు" అని విశ్వః శ్రేయాన్ని కోరారు. మన పూర్వీకులు ఈ భూమిని తల్లిగా భావించారు. మనం కూడా ఆ మార్గంలోనే నడుద్దాం!!

-నన్నయవాణి

# సంపాదకీయం




## ఏప్రిల్ 22

అవునండి. విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం.2006 ఏప్రిల్ 22 న విశ్వవిద్యాలయం ప్రారంభమైంది. పద్దెనిమిదేళ్లవుతోంది. గోదావరి జిల్లాల ప్రజల అభీష్టం నెరవేరింది. ప్రజా సేవకుల,గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి, విద్యావంతుల కృషి ఫలించింది. చదువులతల్లి ఆశీస్సు లభించింది.

ఆదికవి నన్నయ విగ్రహప్రతిష్ట సాక్షిగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న వందెకరాల వెలుగుబంద నేల మీద విశ్వవిద్యాలయం క్షణక్షణాభివృద్ధిని పొందుతోంది.

పరిపాలనా భవనాలు, విలువైన పుస్తకాలతో కేంద్ర గ్రంథాలయం, విద్యార్థుల తరగతి గదులతో సైన్స్, ఇంజనీరింగ్ భవనాలు, కన్వెన్షన్ సెంటర్,విద్యార్థుల హాస్టల్స్, హెల్త్ సెంటర్,క్రీడా ప్రాంగణం, రోడ్లు ఇవన్నీ భౌతికమైన సౌకర్యాలు.

12 బి స్టేటస్,ఏ.ఐ.సి.టి.ఇ, ఐ.ఎస్.ఓ గుర్తింపు పత్రాలు,న్యాక్ గ్రేడింగ్, పర్యావరణ ప్రాంగణం,సదస్సులు,ప్రాజెక్టులు, గోదావరి జిల్లాల కళాశాలలకు మార్గదర్శకాలు... ఇలా ఇదంతా విద్యాపరమైన అభివృద్ధి.

న్యాక్ గుర్తింపు పొందిన కారణంగా రాబోయే రోజుల్లోమరిన్ని మౌలిక వసతుల్ని, నిధుల్ని, అవకాశాల్ని విశ్వవిద్యాలయం చేజిక్కించుకుంటుంది. ప్రస్తుతం మరిన్ని భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.

బ్రహ్మాండమైన విజయాల్లో బ్రహ్మాండమైన మౌనం కూడా ఉంటుంది.వ్యక్తి అయినా,వ్యవస్థ అయినా పడిన ఇబ్బందుల్లో నుంచి, కష్టాల్లోంచి నేర్చుకున్న పాఠమే 'మౌనం'! మనం గెలిచే వరకు మనకథగానీ, మన ప్రస్తావన కానీ ఎవరికి అవసరం ఉండదు. విజయాన్ని సొంతం చేసుకున్న తర్వాతే అసలు కథ మొదలౌతుంది. ప్రతి వ్యవస్థ మౌనంగా వందలాది మందికి నీడనిచ్చి, వేలాది మందికి దారి చూపుతుంది. ఆ మౌనాన్ని, ఆ విజయాల్ని సమాజం గుర్తిస్తుంది, తోడ్పడుతుంది.


పద్దెనిమిదేళ్ల విశ్వవిద్యాలయ అభివృద్ధి క్రమంలో ఎన్నో బాలారిష్టాలు.ఎన్నో ఆటుపోట్లు. వాటన్నిటిని తట్టుకుని నిలబడి ఎదగటమే విజయం.

ఆంధ్ర మహాభారతాన్ని తెలుగు భాషకు, సాహిత్యానికి, తెలుగువారికి అందించిన నన్నయభట్టారకుని పేరుమీదుగా ఏర్పడిన విశ్వవిద్యాలయమిది. ఏదైనా తట్టుకుని నిలబడటానికి ప్రేరణగా నిలిచిన తూర్పు చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుడు వెన్నుదన్ను. వెయ్యేళ్ల క్రితం ఈ నేలపై గౌతమీ తీరం సాక్షిగా వారి వైభవం తెలుగు వారికి పరిచయమే. వారిరువురికి ధ్యాస, విశ్వవిద్యాలయం కోసం కృషిచేసిన మహనీయుల శ్వాస అండదండగా వెలుగుబంద గడ్డపై విశ్వవిద్యాలయం నిరంతరం విద్యా పరీమళాల్ని వెదజల్లుతూ వెలుగొందుతూనే ఉంటుంది.

ఆ నన్నయ వెలుగులో అధికారుల కృషి, సిబ్బంది సేవలు, వేల మంది విద్యార్థుల జీవితాలు దేదీప్యమానం కావాలన్నదే అందరి ఆకాంక్ష!!



బి.ఎడ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్,ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుబ్బారావు.










# నన్నయ విశ్వవిద్యాలయ ఆవిర్భావం అభివృద్ధి

## 18వ ఫౌండేషన్ డే ప్రత్యేక కథనం

**ఏప్రిల్ 22 - 2006. ఆరోజు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల మనసులు ఉప్పొంగేలా, సంతోషించేలా విద్యార్థి లోకానికి సమ్మోహనం కలిగేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో ఆదేరోజు స్థాపించింది. నాడు ఆవిర్భవించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ నేడు ఎన్నో విజయాలను సాధించి ఎక్కువ అనుబంధ కళాశాలలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందింది. 17వసంతాలు పూర్తి చేసుకొని 18వ వసంతంలోకి అడుగుపెట్టిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రారంభ వికాసాలపై నన్నయవాణి ప్రత్యేక కథనం...**

**ప్రారంభం :-**

ఆచార్య చొప్పల రత్నంగారు స్పెషల్ ఆఫీసర్‌గా రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆవరణలోని భవనాలు, జయకృష్ణపురంలోని కొన్ని అద్దె భవనాల్లో విశ్వవిద్యాలయ కార్యనిర్వహణ ప్రారంభమైంది. ప్రారంభంలో మూడేళ్ళపాటు మొదటి ఉపకులపతిగా ఆచార్య కందుల నిరూపరాణి గారు ఆచార్య నియామకాల్ని చేసి కోర్సులు ప్రారంభించారు. 2011 లో కాకినాడ జె.ఎన్.టి.యుకి ఉపకులపతిగా ఉన్న ఆచార్య అల్లం అప్పారావు గారు నన్నయ విశ్వవిద్యాలయానికి రెండు మాసాలు ఇన్‌చార్జ్ వి.సి.గా ఉన్న సమయంలో వెలుగుబందలోని స్వంత స్థలంలో నన్నయ భట్టారకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి రెండు గదుల కార్యాలయాన్ని నిర్మాణం కావించారు. ఇక్కడ ఈ నేలపై మొదటి సారిగా ఎం.ఏ. ఇంగ్లీషు , తెలుగు తరగతుల బోధన జరిగింది. 2012 లో ఉపకులపతిగా బాధ్యతలను చేపట్టిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫిలాసఫీ ప్రొఫెసర్ పసలపూడి జార్జ్ విక్టర్ గారు 2012 లో ఉభయ గోదావరి జిల్లాలలోని కళాశాలలను నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలుగా తీసుకొచ్చారు. 2013 లో స్వంత స్థలంలో రోడ్లు, భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. చిరకాలం నీడనిచ్చే మర్రి, రావి, వేప చెట్లను రోడ్లకు ఇరువైపులా ఒక ప్రణాళికతో ప్రతి ఆచార్యుని చేత నాటించారు.

2014 లో విశ్వవిద్యాలయాన్ని రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల నుండి పూర్తిగా స్వంత స్థలంలోనికి తీసుకొచ్చారు. 2017 లో ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు గారి సారథ్యంలో యు.జి.సి12 బి స్టేటస్‌ని సముపార్జించుకోవడంతో పాటుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తున్న కాకినాడ, తాడేపల్లిగూడెం పి.జి. సెంటర్లను నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోనికి తీసుకొని వచ్చారు. 2020లో ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు బాధ్యతలు స్వీకరించి విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ. మరియు నాక్ గుర్తింపులను తీసుకువచ్చారు. కోవిడ్ కాలంలో అత్యధిక వెబినార్లు నిర్వహించి విద్య, పరిశోధన అభివృద్ధికి కృషి చేసారు.

**ప్రస్తుతం :-**

వీసీ ఆచార్య కె.పద్మారాజు గారి నాయకత్వంలో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందుతుంది.రూ.37.78 కోట్ల భవన నిర్మాణ పనులు విశ్వవిద్యాలయంలో జరుగుతున్నాయి. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, సీఎస్ఐఆర్, సీటీఆర్ఐ వంటి సంస్థలతో ఎంవోయూ లు కుదుర్చుకొని విదార్థుల నైపుణ్యాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కృషి చేస్తున్నారు. పి.ఎం.ఉషా పథకంలో రూ. 20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. జాతీయ స్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, నన్నయ సహస్రాబ్ది ఉత్సవాలకు మంచి గుర్తింపు వచ్చింది. విశ్వవిద్యాలయాన్ని బోధన, పరిశోధనల్లో మరింత ప్రగతి సాధించడానికి కృషి చేస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులుగా ప్రసిద్ధులైన జి.సుధాకర్ గారు రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టి విశేష సేవలందిస్తున్నారు.

**విశ్వవిద్యాలయ కళాశాలలు :-**

ఆర్ట్స్ మరియు కామర్స్ కళాశాలలో 9 కోర్సులు, సైన్స్ మరియు టెక్నాలజీ కళాశాలలో 13 కోర్సులు, ఇంజనీరుంగులో 4 విభాగాలు, విద్యాకళాశాలలో 2 విభాగాలు, మరికొన్ని పి.జి. డిప్లమా కోర్సులు ఉన్నాయి.

**పి.జి. సెంటర్లు :**

కాకినాడలోని మల్లాడి సత్యలింగం నాయకర్ (ఎం.ఎస్.ఎన్) పి.జి సెంటర్ 7 కోర్సులతో, తాడేపల్లిగూడెం పి.జి సెంటర్ 5 కోర్సులతో విద్యాసేవల్ని అందిస్తున్నాయి.





# నన్నయ వర్సిటీ కుటుంబం @ 2024

ఆదికవి నన్నయ యూనివర్సిటీ 18వ ఫౌండేషన్ డే సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరికీ టీ షర్ట్ లు పంపిణీ చేశారు. కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులంతా కుటుంబ పెద్ద ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు సమక్షంలో గ్రూప్ ఫోటో దిగారు. యూనివర్సిటీ 18వ ఫౌండేషన్ డే ను ఘనంగా నిర్వహిస్తున్నామని, కుటుంబ సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# నన్నయ వర్సిటీతో ఒప్పందం... అందరికీ ప్రయోజనం

## “ఫౌండేషన్ డే సందర్భంగా వీసీ పద్మరాజు నాయకత్వంలో జరిగిన ఎంఓయూలపై ప్రత్యేక కథనం”

**నేటి ఆధునిక కాలంలో సాంకేతికత రోజుకో రకంగా మారుతోంది. దానికి తగినట్లే మార్కెట్ అవసరాలు, ఇతర అంశాలు వేగంగా మారుతున్నాయి. వాటిని అందిపుచ్చుకుంటేనే చక్కని కొలువులు దొరుకుతాయి. గతంలో చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగంలో చేరి పని నేర్చుకునేవారు. ఇప్పుడు చదువుకుంటూనే సంబంధిత రంగంలో నైపుణ్యం సంపాదిస్తున్నారు. సంస్థలు సైతం అలాంటి వారినే ఎంపిక చేసుకుంటున్నాయి. దానికి అనుగుణంగానే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ)లు కుదుర్చుకుని విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చుతోంది. వీటి ద్వారా ఆయా సంస్థలకు వెళ్లి ప్రాజెక్టులు రూపొందించడానికి అక్కడి ఉద్యోగులు సహకరిస్తారు. పరిశ్రమకు సంబంధించిన ఎలాంటి పరిశోధన పరమైన అంశం కావాల్సి వచ్చినా అధ్యాపకులు, విద్యార్థులు సహాయపడతారు.**

### జీఎస్ఎల్ ఎంవోయూ...



జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థతో 23.11.023న ఈ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆసక్తి గల నన్నయ విద్యార్థులకు జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థలో యోగా డిప్లొమా, యోగా పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తుంది. ఎంపీఈడీ కోసం ఫిజియోథెరపీ ల్యాబ్ శిక్షణ ఇస్తారు. నన్నయ విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి వైద్య చికిత్సలకు సంబంధించిన రాయితీని కల్పిస్తారు.

### ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డుతో ఎంవోయూ




గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక అందించేందుకు ఇన్ఫోసిస్ తో ఈ ఒప్పందం 16:10 2003న కుదుర్చుకున్నారు. దీనివల్ల విశ్వవిద్యాలయం తో పాటు అనుబంధ కళాశాలలకు సైతం ప్రయోజనం కలగనుంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్ట్ లో 20 వేల కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఎంఓయూ ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులలో రిజిస్ట్రేషన్ చేయించుకుని శిక్షణ పొందొచ్చు. శిక్షణ పూర్తయిన వారికి సంస్థ సర్టిఫికెట్స్ అందజేస్తుంది. వాటి ద్వారా బయట మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ కోర్సులు చేయడం ద్వారా మిగిలిన వారి కంటే సాంకేతికంగా ఉన్నతంగా ఉంటారు.

### సీ.ఎస్.ఐ.ఆర్., సీ.ఎఫ్.టీ.ఆర్.ఐ. ఎంవోయూ




కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్.), సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సి.ఎఫ్.టి.ఆర్.ఐ. – మైసూరు)తో 28.10.3023న కుదుర్చుకున్న ఈ ఒప్పందుతో ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థులకు నూతన విషయాలు ప్రాక్టికల్గా అర్థమవుతాయి. నాణ్యమైన ఆరోగ్యవంతమైన జీవనంలో ఆహారం కీలకపాత్ర పోషిస్తుంది. ఈ ఎంఓయూ ద్వారా రెండు సంవత్సరాల ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సు అందుబాటులోకి వచ్చింది ప్రోగ్రామ్ రూపకల్పన కోసం నిపుణులను బీవోఎస్ కి నామినేట్ చేయడం, అతిథి ఉపన్యాసాలు నిర్వహించడం, చెల్లింపు ప్రాతిపదికన విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ ఆఫర్ చేయడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయి.



రెండు సంస్థల మధ్య ఒప్పందం వినూత్న ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు, ఎన్నో ప్రయోజనాలకు కారణం అవుతుంది. వీసీ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విశ్వవిద్యాలయ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ, అందరినీ భాగస్వామ్యం చేస్తున్నాం. ప్రముఖ సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకోవడం ద్వారా నన్నయ విశ్వవిద్యాలయం ఎన్నో ప్రయోజనాలను పొందుతుంది. ఇటీవల కాలంలో ట్రెండింగ్ లో ఉన్న చాట్ జీపీటీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఆటోమేషన్, ఎనలిటిక్స్ బ్లాక్ చైన్, బిగ్ డేటా, సి లాంగ్వేజ్, సైబర్ సెక్యూరిటీ, కోడింగ్, డేటా సైన్స్, ఎడ్జ్ కంప్లీటింగ్ వంటి టెక్నాలజీలపై పట్టు సాధించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థుల ప్రయోజనార్థం భవిష్యత్తులో మరిన్ని సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తాం.

**ఆచార్య కె.పద్మరాజు**
**ఉపకులపతి, నన్నయ విశ్వవిద్యాలయం**

### సీ.టీ.ఆర్.ఐ. ఎంవోయూ




కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ (పీటీఆర్ ఐ)తో 16.11.2023న కుదుర్చుకున్న ఈ ఎంవోయూతో విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనాలు చేకూరుతాయి. వ్యవసాయ పరంగా అనేక ప్రాజెక్టుల రూపకల్పనకు అవకాశం కలుగుతుంది. విద్య, పరిశోధనా ప్రాజెక్టుల వంటి అంశాల్లో పని చేయవచ్చు. సీ.టీ.ఆర్.ఐ. ఆధ్వర్యంలో నన్నయ విశ్వవిద్యాలయం అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు నిర్వహించనున్నారు.

### 21స్ట్ సెంచరీ సంస్థతో ఎంవోయూ



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు గ్రూప్–II పోటీ పరీక్షలకు శిక్షణ అందించేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు 21స్ట్ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ మధ్య అవగాహన ఒప్పందాన్ని 19.01.2024న పునరుద్దరించారు. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు గ్రూప్–II పోటీ పరీక్షలకు సంబంధించి శిక్షణ అందించేందుకు 21స్ట్ సెంచరీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ముందుకు వచ్చారు. దీనిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులలో ఐదుగురు నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు గ్రూప్ 2 పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## 2006 నుండి వైస్ ఛాన్సలర్‌లు (ఉపకులపతులు)



1.ఆచార్య కందుల నిరూప రాణి
పూర్తిస్థాయి బాధ్యతలు
ఆంగ్లశాఖ - ఆంధ్ర విశ్వవిద్యాలయం


8. ఆచార్య ఈఎన్ ధనంజయ రావు
ఇన్చార్జ్
రిజిస్టార్
నన్నయ విశ్వవిద్యాలయం


2.ఆచార్య బీలా సత్యనారాయణ
ఇన్చార్జ్
వి.సి. ఆంధ్ర విశ్వవిద్యాలయం


9. ఆచార్య ముర్రు ముత్యాలు
నాయుడు
పూర్తిస్థాయి బాధ్యతలు
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం


3. ఆచార్య అల్లం అప్పారావు
ఇన్చార్జ్
వీసీ, జేఎన్టీయూ కాకినాడ


10. ఆచార్య ఎన్. రామకృష్ణారావు
ఇన్చార్జ్
కృష్ణా విశ్వవిద్యాలయం


4. శ్రీ ఎం జి గోపాల్
ఇన్చార్జ్


11. ఆచార్య ఏ.వి. ప్రసాదరావు
ఇన్చార్జ్
రాయలసీమ విశ్వవిద్యాలయం


5. డాక్టర్ డి సాంబశివరావు
ఐఏఎస్ ,
ఇన్చార్జ్


12. ఆచార్య పి. సురేష్ వర్మ
ఇన్చార్జ్
రెక్టార్ నన్నయ విశ్వవిద్యాలయం


6. శ్రీ ఎం జి గోపాల్ ఐఏఎస్
ఇన్చార్జ్


13. ఆచార్య మొక్కా జగన్నాథ రావు
పూర్తిస్థాయి బాధ్యతలు
భూగర్భశాస్త్ర విభాగం
ఆంధ్ర విశ్వవిద్యాలయం


7. ఆచార్య పసలపూడి జార్జి విక్టర్
పూర్తిస్థాయి బాధ్యతలు తత్వశాస్త్ర
విభాగం ఆంధ్ర విశ్వవిద్యాలయం


14. ఆచార్య జివిఆర్. ప్రసాదరాజు
ఇన్చార్జ్
వీసీ, జేఎన్టీయూ, కాకినాడ


15. ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ప్రస్తుతం పూర్తిస్థాయి బాధ్యతలు
ఈసీఈ విభాగం, జేఎన్టీయూకే

## 2006 నుండి రిజిస్ట్రార్లు (కులసచివులు)



1. ఆచార్య ఎ. నాగేశ్వర రావు


2. ఆచార్య ఎస్. భార్గవ రామ్మోహనరావు


3. ఆచార్య డి.ఎస్.వి.వి.డి.ప్రసాద్


4. ఆచార్య కె. రఘుబాబు


5. ఆచార్య ఇ. ఎన్ ధనంజయరావు


6. ఆచార్య కె. శ్రీ రమేష్


7. ఆచార్య ఎ. నరసింహారావు


8. డా॥ టి. మురళీధర్


9. ఆచార్య టి. అశోక్


10. ఆచార్య ఎస్ . టేకి


11. ఆచార్య బట్టు గంగారావు


9. ఆచార్య టి. అశోక్


13. ఆచార్య జి.సుధాకర్
ప్రస్తుత కులసచివులు

## గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి

| | |
|---|---|
| 1. శ్రీ మెంటే పద్మనాభం - రాజ్యసభ సభ్యులు(మాజీ) | భీమవరం |
| 2. డా॥ టి. చిరంజీవినీ కుమారి | కాకినాడ |
| 3. డా ॥ కె. రామచంద్రరాజు | ఎనుగొండ |
| 4. శ్రీ ఎమ్ . వి.వి. సత్యనారాయణ | గొల్లల మామిడాడ |
| 5. శ్రీ పోతుల విశ్వం | కాకినాడ |
| 6. శ్రీ గోకరాజు వేంకట నరసింహరాజు | భీమవరం |
| 7. డా॥ చినమిల్లి సత్యనారాయణ రావు | రసాపురం |
| 8. శ్రీ తేతలి ఆదిరెడ్డి ( కొండబాబు) | నపర్తి |
| 9. శ్రీ మాగంటి సుభాష్ చంద్రబోస్ | ఏలూరు |
| 10. శ్రీ మంగెన వేంకట సత్యనారాయణ మూర్తి | మల్కిపురం |
| 11. శ్రీ వి . సీతారామరాజు | కాకినాడ |
| 12. డా॥ ఎమ్ . రంగారావు | తాడేపల్లిగూడెం |
| 13. శ్రీ అద్దేపల్లి శ్రీధర్ | రాజమహేంద్రవరం |
| 14. శ్రీ అలుగు ఆనంద శేఖర్ | జంగారెడ్డిగూడెం |
| 15. ఆచార్య బి . జనార్దనరెడ్డి | భీమవరం |
| 16. డా॥ జి . తమ్మయ్య | పెనుగొండ |
| 17. శ్రీ ఎస్ . కోటేశ్వర రావు | ఏలూరు |
| 18. శ్రీమతి కె. అరుణ | తణుకు |
| 19. డా॥ కోరుకొండ వేంకటస్వామి | రాజమహేంద్రవరం |
| 20. శ్రీమతి ఎ. లలితా దేవి | నరసాపురం |
| 21. శ్రీ వై .ఎస్ నరసింహారావు | రాజమహేంద్రవరం |
| 22. శ్రీ జాస్తి జనార్దన మూర్తి | రాజమహేంద్రవరం |
| 23. శ్రీ చావా రామకృష్ణ - శాసన సభ్యులు (మాజీ ) | నల్లజర్ల |



### ఏప్రిల్ 22

విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ఇదే రోజు ప్రస్తుత ఉపకులపతివర్యులు ఆచార్య కె.పద్మరాజుగారి పుట్టిన రోజు కావటం మరొక విశేషం.
వారికి విశ్వవిద్యాలయం శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

శుభమస్తు!!

\- నన్నయవాణి

ప్రకృతిః పంచభూతాని గ్రహా లోకాః స్వరాస్తథా!
దిశః కాలశ్చ సర్వేషాం సదా కుర్వంతు మంగలం!!

# ధరిత్రీ దినోత్సవం

ప్రకృతిలోని పంచభూతాలు, అంతరిక్షం, గ్రహాలు ఈ విశ్వమంతటికి శుభం జరగాలని మన పూర్వీకులు నిత్య ప్రార్ధనలు చేసేవారు."సర్వేజనాః సుఖినోభవంతు" అని విశ్వః శ్రేయాన్ని కోరారు. శాస్త్ర సాంకేతిక యుగంలో వస్తున్న మార్పులే గొప్పవనుకుని ప్రకృతిని అశ్రద్ధ చేయవద్దని మహనీయులు ఘోషిస్తున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను ప్రజా జీవనం మీదకి వదలొద్దని, పచ్చని పంట పొలాలను ఉప్పు నీటి క్రయ్యలుగా మార్చవద్దని పర్యావరణవేత్తలు మొత్తుకుంటున్నారు. ఎవరి ఇంటిని వారు కల్మషరహితంగా ఉంచుకోవాలని ప్రబోధిస్తున్నారు. మన పూర్వీకులు ఈ భూమిని తల్లిగా భావించారు.నా పాదాలను నీ మీద మోపుతున్నాను. ఓ భూదేవీ! నన్ను క్షమించు తల్లీ!అని నమస్కరించి పవిత్ర భావంతో మట్టిని స్పృశించారు.

"నిన్ను గూర్చి పాడుకుందు, నన్ను గూర్చి పాడుకొందు, నిన్ను నన్ను కన్నతల్లి నేల గూర్చి పాడుకుందు" అన్నారు సి.నా.రె. నేలమ్మ! నేలమ్మ! నేలమ్మ! నీకు వేల వేల వందనాలమ్మా!! అని పరవశించుకుంటూ పాడారు శ్రీ సుద్దాల అశోక్ తేజ. ప్రకృతిలో పరవశించిన కవులు ప్రకృతికి హాని జరిగితే తట్టుకోలేరు. పరమాద్భుత తత్వాన్ని తనలోని నిబిడీకృతం చేసుకున్న పుడమి మానవునికి ఆవాసమై జీవికనిచ్చింది. అందుకే ఈ భూమి మీద ఉన్న నదులు, సముద్రాలు, మహా సాగరాలు, ఆకాశమార్గాలు, పర్వతాలు దేశాలను వేరు చేస్తున్న సరిహద్దులు కావు. సమైక్యం చేయగల మైత్రీ బంధాలు అవి. విశ్వజనీయమైన మానవ జీవితానికి ఆదర్శ భావనలు. ఆ దృష్టితోనే మన ఋషులు సకల ప్రకృతిని, ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా, అఖండంగా, పవిత్రంగా, పరమాత్మ తత్వంగా దర్శించారు.

మనిషికి ప్రకృతి అనేక వరాలను ప్రసాదించింది. ప్రకృతితో సహజీవనం చేస్తున్నప్పుడు నాగరికత కలకాలం వర్ధిల్లుతుంది. కానీ నాగరికత అభివృద్ధి ముసుగులో సహజ వనరుల దుర్వినియోగం పెరిగిపోతే మానవ మనుగడకే ముప్పు తప్పదు. భూమి, నీరు, గాలి, ఆకాశం వీటితో కూడిన ప్రకృతి ఏదైతే ఉందో అది భౌతిక పర్యావరణం. ఆ పర్యావరణం మరణం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత పూర్తిగా మనిషిదే.

ఇవాళ మనం తినే ఆహారంతో పాటు పీల్చే గాలి,త్రాగే నీరు కలుషితమైపోతున్నాయి. మన చుట్టూ ఉన్న కాలుష్యం అనేక రూపాలలో వ్యాపించి మనల్ని కబళించడానికి ప్రయత్నిస్తుంది. పంచభూతాలు కలుషితం అవడంతో ప్రకృతి తన సహజ సౌందర్యాన్ని కోల్పోయి దీనాతి దీనంగా విలపిస్తోంది. ఈ విషయాన్ని పట్టించుకోకపోతే చివరికి ఈ భూగోళం నివాసయోగ్యమే కాకుండా పోతుందేమో.

దార్శనికులు సామాజిక శ్రేయస్సు, వ్యక్తి యొక్క మోక్షాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతితో సహజీవనం చేయాలని జీవన విధానాన్ని అందించారు. దాని ఆధారంగానే వేల సంవత్సరాలుగా ఈ ప్రపంచ సమాజం జీవిస్తూ వచ్చింది. ప్రస్తుతం ఏర్పడుతున్న సంకట పరిస్థితిని భౌతిక పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని పర్యావరణాన్ని, నిష్కల్మషంగా ఉంచుకుంటూ జీవించాలనే విషయాన్ని ఎవరికి వారు అవగాహన చేసుకోవలసిన సమయం ఇది.

పెర్మోంట్ కు చెందిన ప్రాకృతికవాది జార్జి పెర్కిన్స్ మార్స్ ప్రకృతిని విధ్వంసం చేస్తున్న మనిషి గురించి రాస్తూ.. "మనిషి ఎక్కడున్నా విచ్ఛిన్నకర శక్తి. మనిషి ఎక్కడ అడుగుపెడతాడో అక్కడ ప్రకృతిలోని సమతౌల్యం విపరీతంగా దెబ్బతింటుంది. భూమిపైనున్న అన్ని సంక్లిష్ట జీవుల్లోనూ మనిషి అత్యధికంగా ప్రకృతిని శక్తిహీనంగాచేస్తూ తాను తాను శక్తివంతుడవుతున్నాడు" అని మనిషి – ప్రకృతి గ్రంథంలో అన్నారు.

ఈ ధరిత్రి దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో మనం భాగస్వామ్యం కావడానికి ప్రయత్నం చేద్దాం.

**- సంపాదకుడు**




# భూమాతను రక్షిద్దాం!

సాంకేతికంగా ఎంత ఎదిగినా మనిషికి ఆధారం భూమి మాత్రమే. సమస్త జీవ సముదాయాన్ని మోసేది భూమి. భూమి అంటే 84 లక్షల జీవరాశుల సముదాయం. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి,జీవవైవిధ్య పతనాన్ని ఆపడానికి భూమిని రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.అందుకోసం ప్రత్యేకంగా మనం చర్యలు తీసుకోవాలి.
ఈ క్రమంలో నుంచి వచ్చిందే "ప్రపంచ ధరిత్రి దినోత్సవం". దీనిని 'అంతర్జాతీయ మదర్ ఎర్త్?డే' అని కూడా పిలుస్తారు.దీనిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన నిర్వహిస్తుంటారు.రోజు రోజుకూ తీవ్రమవుతున్న ప్రపంచ వాతావరణ సంక్షోభంపై దృష్టి సారిస్తూ ఎర్త్?డే చేస్తారు. అధిక జనాభా, జీవవైవిధ్యాన్ని కోల్పోవడం, ఓజోన్ పొర క్షీణించడం, పెరుగుతున్న కాలుష్యంతో సహా పెరుగుతున్న పర్యావరణ సమస్యలపై ఈ రోజు ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 1970 నుంచి ప్రారంభమైన ఈ దినోత్సవ నేడు 195 దేశాలకు పైగా జరుపుకుంటున్నాయి.భూగోళంపై మానవ ప్రమేయాన్ని తెలియజేయడం,అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ప్రతి ఏటా ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. 2023న 'జీవజాతులను రక్షిద్దాం' అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తే,ఈ సంవత్సరం 'ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్' అనే నినాదంతో ముందుకు వచ్చారు.అంటే 2040 సంవత్సరం నాటికి భూమి మీద ఉన్న ప్లాస్టిక్ ను 60% తగ్గించాలని నిర్ణయించారు.
మనిషి అంత ఎత్తుకు ఎదిగనా మనకు ఆధారం భూమి మాత్రమే.
గాలి,నీరు,నింగి,నిప్పు,నేల ఈ పంచభూతాల సముదాయం వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుంది.వీటిలో ఏ ఒక్కటి లోపించిన జీవితం అస్తవ్యస్తమవుతుంది.భూమిపై అన్ని వనరులూ సక్రమంగా ఉంటేనే మానవ అభివృద్ధి నిజమవుతుంది. కానీ, అంతులేని ఆధిపత్య దాహం వల్ల భూమండలం కాలుష్య కాసారంగా మారిపోయింది. ఉపరితలంపై ఉన్న వనరులే కాదు, భూగర్భ జలాలు, ఖనిజ వనరులను పలు దేశాలు విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల భూతాపం పెరిగి రాబోయే కొన్ని దశాబ్దాలలో ముడిచమురు నిల్వలు అంతరించిపోయే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ భూగోళంపై హరితదనం తగ్గిపోవడం, కొన్ని రకాల జీవరాశులు నశించిపోవడం వల్ల భూతాపం పెరుగుతూ వస్తోంది. నానాటికీ పెరుగుతున్న భూతాపంతో ప్రకృతి సమతౌల్యత దెబ్బతిని జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతోంది.
మరి ఇలాంటి భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం.

పెరుగుతోన్న భూతాపం, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరణక్ష విషయమై ప్రజల్లో అవగాహన పెంచి, అంతరించిపోతున్న జీవజాతులను కాపాడుకోవడానికి 1970లో బీజం పడింది. 1969 జనవరి 28న శాంటా బార్బరా సముద్రతీరం చమురు తెట్టులతో నిండిపోవడంతో సముద్ర తీరమే ఆలంబనగా ఉన్న వందలాది జీవజాతులు మృత్యువాతపడ్డాయి. సుమారు నాలుగు వేల పక్షులు ఆ చమురు తెట్టులో చిక్కుకొని ఎగిరే దారిలేక అవి ప్రాణాలొదిలాయి. జీవ వైవిధ్యం ప్రమాదంలో పడటంతో ప్రపంచ ధరిత్రి దినోత్సవానికి ఈ సంఘటన పునాదిగా మారింది. అమెరికన్ సెనేటర్ గెలార్డ్ నెల్సన్ పర్యావరణ పరిరక్షణకు పిలుపునివ్వడంతో అమెరికాలో 20 లక్షల మంది ఏప్రిల్ 22న నిర్వహించిన తొలి ధరిత్రి దినోత్సవంలో పాల్గొన్నారు.

**నేల అంటే మట్టి మాత్రమే కాదు, సమస్త జీవకోటికి రక్షణ కవచం.**

భూమిపై అన్ని వనరులూ సక్రమంగా ఉంటేనే మానవ అభివృద్ధి నిజమవుతుంది. కానీ, అంతులేని ఆధిపత్య దాహం వల్ల భూమండలం కాలుష్య కాసారంగా మారిపోయింది. ఉపరితలంపై ఉన్న వనరులే కాదు, భూగర్భ జలాలు, ఖనిజ వనరులను పలు దేశాలు విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల భూతాపం పెరిగి రాబోయే కొన్ని దశాబ్దాలలో ముడిచమురు నిల్వలు అంతరించిపోయే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. రోజురోజుకూ భూగోళంపై హరితదనం తగ్గిపోవడం, కొన్ని రకాల జీవరాశులు నశించిపోవడం వల్ల భూతాపం పెరుగుతూ వస్తోంది. నానాటికీ పెరుగుతున్న భూతాపంతో ప్రకృతి సమతౌల్యత దెబ్బతిని జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతోంది.
పరిశ్రమలు, వాహనాలు తదితరాల నుంచి వెలువడుతోన్న క్లోరోఫోరో కార్బన్‌లు భూగ్రహాన్ని మరింత వేడెక్కిస్తూ పలు కాలుష్యాలకు కారణమవుతున్నాయి. భూతాపం పెరగడంవల్ల పర్యావరణంలో పెనుమార్పులు చోటుచేసుకుని జీవరాశుల మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరోవైపు వాతావరణంలో మార్పుల కారణంగా జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వృక్షాలను విచక్షణారహితంగా నరికివేస్తున్నందున అడవులు అంతరించిపోతున్నాయి. సరైన వర్షాలు లేక కరువుకాటకాలు సంభవిస్తున్నాయి. దీంతో జల వనరులు నానాటికీ తీసుకట్టుగా మారుతున్నాయి. తత్ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. అకాల వర్షాలు, విపరీతమైన వేడిమి కారణంగా గ్లోబల్ వార్మింగ్‌తో ఓజోన్ పొర దెబ్బతింటోంది.ధరిత్రి దినాన్ని 2009 నుంచి ఐక్యరాజ్యసమితి 'ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్‌డే'గా మార్చింది. కొన్ని దేశాల్లో 'ధరిత్రి వారం'ను నిర్వహిస్తున్నారు. భూమితో మానవాళికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు, ప్రచారంతో 'ధరిత్రీ వారం' జరుపుతున్నారు. మొత్తం 195 కు పైగా దేశాలు 'ఎర్త్‌డే'లో భాగమవుతున్నాయి. ప్లాస్టిక్ వాడకపోవడమే మంచిది. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టాలి. నీటి వృథాను అరికట్టాలి. వీలైనన్ని మొక్కలు నాటాలి.

తొమ్మిదో దశకం నుంచి ప్రపంచవ్యాప్తంగా సుమారు 12.9 కోట్ల హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ భూములు కనుమరుగయ్యాయి.
ఈ ధరిత్రీ మన అందరిది, ఇందులో మనుషులతో పాటు సమస్త ప్రాణకోటి జీవించేందుకు అర్హత కలిగి ఉంది. కానీ, నేడు విస్తరిస్తున్న నగరీకరణ కారణంగా పచ్చని అడవులు నశించిపోతున్నాయి, అరుదైన జీవజాతులు కనుమరుగై పోతున్నాయి, పక్షులు అంతరించిపోతున్నాయి మొత్తం మీద జీవసమతుల్యత దెబ్బతింటోంది. అందరికీ చెందాల్సిన ధరిత్రి కేవలం మనిషి స్వార్థంతోనే వినాశనానికి దారితీస్తుంది. ఇష్టారీతిన ప్లాస్టిక్ వాడకం, నేలపైన చెత్తచెదారలు, నదులు కలుషితం చేయడం, అడవులు నరికివేయడం వంటివి అన్నీ మనిషి తెలిసి చేస్తున్న తప్పిదాలే. ఈరోజు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటుతున్నాయంటే, నీరు లేక జనం అల్లాడుతున్నారంటే అందుకు కారణం స్వయంకృతపరాధమే.
మనకు ఉన్నది ఈ భూమి ఒక్కటే, ఇదే మన ఇల్లు.పుడమిని కాపాడుకుంటేనే మనకు మనుగడ అని అందరికీ తెలియాలి. భూమాతను రక్షించుకోవాలి.

**- బి.సుశాంత్ కుమార్**
**పూర్వ విద్యార్థి**, ANUR

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in